ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.07-06-2025 సమయం.18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. బనకచర్ల రిజర్వాయర్ ప్రాజెక్టు విషయంలో తెలంగాణకు ఎలాంటి అన్యాయం జరగదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు.
2. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యతనిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.
3. కాళేశ్వరం కమిషన్ ముంగిట బీజేపీ పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ అసత్యాలతో కూడిన వాగ్మూలం ఇచ్చారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు.
4. రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు ఈద్-ఉల్-అధా... బక్రీద్ పర్వదినాన్ని ముస్లింలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు.

----------------------

**కిషన్ రెడ్డి**

బనకచర్ల ప్రాజెక్టుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన డీపీఆర్ ను కేంద్ర ప్రభుత్వం ఇంకా పరిశీలించలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలంగాణ ప్రభుత్వం కేంద్రంపై విమర్శలు చేయడం సరికాదని ఆయన స్పష్టం చేశారు. ఈ అంశంలో కేంద్రం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుందని సామరస్యపూర్వకంగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తుందని ఆయన అన్నారు. బనకచర్ల

ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ వాదనలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో లేఖను రాయాలని ఆయన సూచించారు.

**డెస్క్**

----------------------

**కరీంనగర్ జిల్లా**

నరేంద్రమోదీ ప్రభుత్వం రోడ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కరీంనగర్ నియోజకవర్గం కొత్తపల్లి మండలంలోని ఖాజీపూర్ లో  జాతీయ ఉపాధి హామీ పథకం కింద 14 లక్షల రూపాయలతో చేపట్టిన రోడ్డును బండి సంజయ్ ప్రారంభించారు. అనంతరం కొత్తపల్లి మండలంలోని ఆసిఫ్ నగర్ లో 9 లక్షల 50 రూపాయల ఎంపీ లాడ్స్ నిధులతో నిర్మించనున్న మార్కెట్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ''కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద మొత్తం  పెద్ద ఎత్తున పనులు కొనసాగుతున్నాయని, ఈ పథకం కింద దాదాపు 31 కోట్ల 12 లక్షల రూపాయల పనులు జరుగుతున్నాయని అన్నారు.

**పిటిసి, కరీంనగర్**

---------------------

## Special Feature – 11 YEARS OF GOVT (T3P2)

## NRT:

సేవ, సుపరిపాలన, పెదల సంక్షేమం ధ్యేయంగా గత దశాబ్ద కాలంలో మన దేశంలో గొప్ప పరివర్తన వచ్చింది. కీలక రంగాల్లో గత 11 ఏళ్లుగా ప్రభుత్వం చేసిన కృషిపై ఆకాశవాణి వార్తా

విభాగం ప్రత్యేక కథనాల శ్రేణిని ప్రసారం చేస్తోంది. పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధిపై ప్రత్యేక కథనం ... మీ కోసం..

**Voice cast:**

---------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించిన ఎక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమ స్ఫూర్తితో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన పర్యావరణ ప్రచారకర్త పి. రాజేశేఖర్ సామాజిక భాద్యతతో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ...

------------- **బైట్ పి. రాజేశేఖర్** ---------

**NRT:**

దేశ హరిత పరివర్తన... ఒక విధాన చర్యకంటే ఎంతో ఎక్కువ. ఇదొక ప్రజా ఉద్యమం. భావి తరాలకు ఒక వాగ్దానం.

**Desk**

-----------------------------

**హరీష్ రావు -కాళేశ్వరం**

మేడిగడ్డ బ్యారేజీలో 2 పిల్లర్లు మాత్రమే కుంగితే మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టు కూలినట్లుగా కాంగ్రెస్ పార్టీ నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆయన తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మొత్తంగా ప్రాజెక్టు ద్వారా 20.33 లక్షల ఎకరాలకు నీరు అందించామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మహారాష్ట్ర అభ్యంతరం చెప్పకుండా చర్చలు జరిపామని, మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించామన్నారు.

**డెస్క్**

-----------------------------

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

-----------------------

**నల్లగొండ జిల్లా - సాగర్**

నాగార్జున సాగర్ జలాశయం క్రస్టుగేట్ల నిర్వహణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. జలాశయం అథారిటీ ఆధ్వర్యంలో ప్రధాన డ్యాంకు ఉన్న 26 క్రస్టుగేట్లకు గ్రీజింగ్, రబ్బర్ సీళ్లు, రోప్ గ్రిజింగ్ వంటి ప్రక్రియలు చేపడుతున్నారు. అలాగే గేట్ల నియంత్రణకు మోటార్లు బిగించి వాటి పని తీరును పరిశీలిస్తున్నారు.

**పిటిసి/నల్లగొండ జిల్లా**

------------------------

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృతజ్ఞతలు తెలియజేశారు. దేశంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీని పాల్వంచలో నెలకొల్పడానికి ప్రణాళికలు సిద్ధం చేయడంతో పాటు, 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయనుండడంతో జిల్లాలో విద్య, ఉపాధి అవకాశాలు మెరుగు అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే సీతారామ ప్రాజెక్ట్ తో 54 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

**బైట్ కూనంనేని సాంబశివరావు**

**PTC- B.KGM**

----------------------

**తుమ్మల నాగేశ్వర రావు**

కాళేశ్వరం కమిషన్ ముంగిట బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ అసత్యాలతో కూడిన వాగ్మూలం ఇచ్చారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. ఆయన కమిషన్ కి ఇచ్చిన సమాధానాలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయని, ఆయన ప్రాస్తావించిన సబ్ కమిటీ కాళేశ్వరం నిర్మాణం కోసం నియమించింది కాదని, మేడిగడ్డ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చి తర్వాతే ఈ కమిటీని వేశారని మంత్రి స్పష్టం చేశారు.

డెస్క్

----------------------

**ఆటో రిక్షాలు**

హైదరాబాద్ లో 65 వేల కొత్త ఆటో రిక్షాలకు అనుమతులు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.  వీటిలో 20 వేలు ఎలక్ట్రిక్, 10 వేలు LPG, 10 వేలు CNG ఆటోలకు పర్మిషన్ తో పాటు మరో 25 వేల ఆటో ఇంజన్లు ఎలక్ట్రిక్, CNG, LPGగా మార్చేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది.

డెస్క్

----------------------

**బక్రీద్**

రాష్ట్ర వ్యాప్తంగా ముస్లింలు ఈ రోజు భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగను జరుపుకుంటున్నారు. అన్ని జిల్లాల్లోని మసీదులు, ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొంటున్నారు. ఈద్-ఉల్-అధా పర్వదినం సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ త్యాగానికి, సహనానికి, భక్తి విశ్వాసాలకు ప్రతీక అని తమ సందేశాలలో పేర్కొన్నారు.

డెస్క్

-------------------------

**బక్రీద్-జిల్లాలు**

జంట నగరాల వ్యాప్తంగా ముస్లీం సోదరులు బక్రీద్ పండుగ భక్తిశ్రద్దలతో జరుపుకుంటున్నారు. శాంతి, సహనం, ఐకమత్యం, సామరస్యం వంటి ఉధాత్త భావాలను ఈ పర్వం ప్రతిఫలిస్తుంది. సామాజిక సమగ్రతను ఆవిష్కరించే ఈ పండుగను రాష్ట్ర వ్యాప్తంగా ముస్లీం సోదరులు సంప్రదాయ రీతిలో నిర్వహించుకుంటున్నారు.

బక్రీద్ పండుగ సందర్భంగా కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలోని ఈద్గాలో మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని ఎమ్మెల్యే అన్నారు.

నిర్మల్ జిల్లావ్యాప్తంగా ముస్లిం సోదరులు ఈరోజు భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగను జరుపుకున్నారు. జిల్లాలోని మసీదులు ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.

హన్మకొండ జిల్లా వ్యాప్తంగా ఈద్గాలలో  ఈద్ ఉల్ అధా బక్రీద్ వేడుకలు ముస్లింలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. హన్మకొండ,వరంగల్, కాజీపేటలో ఉన్న వద్ద ఈద్గాల వద్ద జరిగిన ప్రార్థనల్లో స్థానిక ప్రజాప్రతినిధులు ముస్లిం సోదరులతో కలిసి పాల్గొన్నారు.

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పలు ఈద్గాలలో బక్రీద్ వేడుకలను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకుంటున్నారు. చిన్నారులు, యువకులు, వయో వృద్ధులు వేలాదిగా ఈద్గాలకు తరలి వచ్చి  సామూహిక ప్రార్థనలు నిర్వహించారు.

త్యాగనిరతికి, సహనానికి, ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగ ముస్లిం సహోదరుల కుటుంబాలలో శాంతి నెలకొల్పాలని వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి ఆకాంక్షించారు.

**(పీటీసీ/కరీంనగర్, నిర్మల్, హన్మకొండ, మహబూబాబాద్, వనపర్తి)**

---------------------

**పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా**

ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం సందర్భంగా, రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల, వేములవాడ పట్టణాలలో యువజన సంఘాల ఆధ్వర్యంలో పోషక ఆహారం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదానం, ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. . ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ...

------------- **బైట్** ----------

**పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా**

----------------------

**ఎండ్**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

-----------------------